# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 90 ప్రకాశం, సోమవారం 29- 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## హెష్విత మల్టీ స్పెషాలిటీ దంత వైద్య శాల వారి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం...







కందుకూరు–హెష్విత మల్టీ స్పెషాలిటీ దంత వైద్య శాల వారి ఆధ్వర్యంలో కందుకూరు పట్టణం,కోవూరు రోడ్‌లో సాయిబాబా ఆలయం వద్ద పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ పాలడుగు దేవి నవ్య డాక్టర్ గౌతమ్ నెప్పాల లు పాల్గొని స్థానిక ప్రజలకు,చిన్నారులకు దంత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.అనంతరం శిబిరంలోప్రజలకు దంత ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన చికిత్సలపై సూచనలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ.. వైద్య శిబిరం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉ ందని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించిందని,భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**–హెష్విత మల్టీ స్పెషాలిటీ దంత వైద్య శాల ఆధ్వర్యంలో పట్టణం లోని కోవూరు రోడ్‌లో సాయిబాబా ఆలయం వద్ద పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ పాలడుగు దేవి నవ్య డాక్టర్ గౌతమ్ నెప్పాల లు పాల్గొని స్థానిక ప్రజలకు,చిన్నారులకు దంత పరీక్షలనుచేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.అనంతరం శిబిరంలో ప్రజలకు దంత ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన చికిత్సలపై సూచనలనుతెలియజేశారు.వారు మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించిందని,భవిష్యత్తులో ఇటువంటి సేవాకార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అనంతబాబు నన్ను చంపేస్తానంటూ బెదిరిస్తున్నాడు: ఎమ్మెల్యే శిరీషాదేవి

**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 28** ఏపీ ఎమ్మెల్సీ అనంతబాబు తనను చంపేస్తానని బెదిరిస్తున్నారంటూ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి తీవ్ర విమర్శలు గుప్పించారు. తనను బెదిరిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేనని కూడా చూడకుండా బెదిరించడం సరికాదని, ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో వైసీపీ హత్యా రాజకీయాలకు బీజం వేసిందని ఆరోపించారు. ఏజెన్సీలో బినామీల పేరుతో క్వారీలు, రంగురాళ్ల తవ్వకాలు, కలప, గంజాయి దందా చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారని, బెదిరింపులకు తాను భయపడనని స్పష్టం చేశారు.

## క్రీడాకారులు జాతీయ స్థాయిలో నిలవాలి - ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,**యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో కావలికి గుర్తింపు తీసుకురావాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.కావలి పట్టణంలోని ఎస్ ఏ ఏపీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న కె సి సి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసినఆయన కె సి సి కమిటీ సభ్యులు, క్రీడాకారులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. క్రీడాభిమానుల నినాదాలు, మధ్య మైదానం ఉత్సాహంతో నిండిపోయింది.టోర్నమెంట్ ప్రారంభానంతరంఆయన క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి సందడి చేశారు. నాయకుడిగా మాత్రమే కాకుండా ఒక క్రీడాభిమాని గా మైదానంలోకి దిగడం యువతను మరింత ఉత్సాహపరిచింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే అవసరం. శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, పోటీ స్ఫూర్తి క్రీడల ద్వారానే వస్తాయి.కావలి క్రీడాకారులు రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ స్థాయిలో నిలవాలంటే నిరంతర కృషి అవసరం" అని సూచించారు. కావలి క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఎస్ ఏ ఏపీ క్రీడా మైదానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ మైదానానికి సంబంధించిన అభివృద్ధి నిధులు త్వరలో మంజూరు కానున్నాయని వెల్లడించారు.క్రీడాకారులు, వాకర్ల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ నిర్మాణం కూడా



చేపట్టనున్నట్లు తెలిపారు.. ఈ టోర్నమెంట్ నిర్వహించాలంటే ఎంతో కష్టంతో కూడింది టోర్నమెంట్ నీ ముందుంటే నడిపిస్తున్న కె సి సి అధ్యక్షులు సిద్ధు యువతకు అవకాశాలు కల్పించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొంటూ ఈ కె సి సి క్రికెట్ టోర్నమెంట్‌లో 80 జట్లు పాల్గొంటున్నాయని, 20 రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోకె సి సి కమిటీ సభ్యులు,క్రీడాభిమానులు, పార్టీ నాయకులు,స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు పెద్ద పీట ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైం కౌంటర్ ప్రతినిధి,**మహిళా సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రతిబింబంగా, కావలి మండల మహిళా సమాఖ్య 20వ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఆయనకుఅధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు,పొదుపు మహిళలు ఘన స్వాగతం పలికారు.వెలుగు కార్యాలయం వద్ద పొదుపు మహిళలు ఏర్పాటు చేసిన రంగురంగుల ముగ్గులను ఆయనపరిశీలించారు. మహిళల సృజనాత్మకత, కళాత్మకత అద్భుతంగా ఉ ందని ప్రశంసిస్తూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. అనంతరం డిఆర్డిఏ సౌకర్యంతో కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులు, స్వయం ఉ పాధి కార్యక్రమాలను వివరంగా తెలుసుకొని, ఇలాంటి ప్రయత్నాలకు ప్రభుత్వం పూర్తి స్థాయి మద్దతు అందిస్తుందని భరోసా ఇచ్చారు.ఆయన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం పొదుపు మహిళలకు చెక్కులు పంపిణీ చేసి, వారి ఆర్థిక స్వావలంబన దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు.ముగ్గుల పోటీలో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఆయన చేతుల మీదుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోంది. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు, సమాజం, రాష్ట్రం ముందుకు సాగుతాయి" అని అన్నారు. కావలి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని స్పష్టం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కావలి నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందబోతోందని తెలిపారు.ముఖ్యంగా కావలి మండలంలో త్వరలోనే కొత్త రోడ్లకు శ్రీకారం చుట్టబోతున్నామని ప్రకటించారు.ఈ సమావేశంలో మహిళా సమాఖ్య సభ్యులు, పొదుపు సంఘాల ప్రతినిధులు, డి ఆర్ డి ఏ అధికారులు, వెలుగు సిబ్బంది, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్‌కు ధీటుగా,,,,రూ.500 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 28** రైళ్లలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకుని కేంద్ర రైల్వే శాఖ రానున్న ఐదు సంవత్సరాల్లో రైళ్ల సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 48 నగరాలను దీని కోసం ఎంపిక చేయగా, ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుపతి, విశాఖపట్నం , విజయవాడ రైల్వే స్టేషన్లను ఎంపిక చేశారు. రానున్న రోజుల్లో ఈ స్టేషన్ల నుంచి నడిచే రైళ్ల సంఖ్య రెట్టింపు కానుంది. ఈ క్రమంలో విశాఖ రైల్వే స్టేషన్‌కు సంబంధించి కీలక అలర్ట్ జారీ చేశారు, ఇది ప్రయాణికులకు నిజంగా శుభవార్త అనే చెప్పవచ్చు. స్టేషన్ అభివృద్ధి కోసం రూ. 500 కోట్లు కేటాయించడమే కాక, రానున్న 5 ఏళ్లలో ఈ స్టేషన్‌లో రైళ్ల సంఖ్యను రెట్టింపు, అనగా 74కు, పెంచనున్నారు.

రాబోయే ఐదేళ్లలో విశాఖపట్నం నుంచి నడిచే రైళ్ల సంఖ్య రెట్టింపు అవుతుందని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కేంద్ర రైల్వే శాఖ ప్రకటించింది. ఇదిలా ఉంటే ఇప్పటికే రూ. 500 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసే ప్రణాళికలు సిద్ధమయ్యాయి. విశాఖ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్యను 8 నుంచి 14కు పెంచుతామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. రాబోయే ఐదేళ్లలో విశాఖపట్నం డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని రైల్వే వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం విశాఖపట్నం రైల్వే స్టేషన్ నుంచి రోజుకు 37 రైళ్లు నడుస్తున్నాయి. కేంద్రం నిర్ణయం ప్రకారం, రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య 74కు చేరుకుంటుంది. అంటే, విశాఖ నుంచి డిమాండ్ అధికంగా ఉండే సికింద్రాబాద్, బెంగళూరు, చెన్నై, తిరుపతి, ఢిల్లీ, ముంబై, అహ్మదాబాద్, కోల్‌కతా, రాయ్‌పూర్ వంటి నగరాలతో పాటు, అరకులోయ వంటి పర్యాటక ప్రాంతాలకు కొత్త రైళు అందుబాటులోకి వస్తాయి. వీటితో పాటు విశాఖ నుంచే కాశీ వంటి పుణ్యక్షేత్రాలకు కూడా రైళ్లు నడిచే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే తిరుపతి, బెంగళూరులకు వందేభారత్ రైళ్లు నడపాలనే ప్రతిపాదనలు కూడా కార్యరూపం దాల్చుతాయి. విశాఖపట్నం రైల్వే స్టేషన్ రద్దీగా మారింది. ఇక్కడ లైన్ల సంఖ్య పరిమితంగా ఉ ండటంతో, కొన్ని రైళ్లు దువ్వాడ దాటిన తర్వాత స్టేషన్ బయటే ఆగిపోతున్నాయి. మరికొన్ని రైళ్లను ఒకటి, 2 రోజుల తర్వాత షెడ్యూల్ చేయాల్సి వస్తోంది. ఈ



పరిస్థితుల్లో వాటిని నిలిపి ఉంచడానికి సరైన చోటు లేక, నగర శివారు మార్గాల్లో ఖాళీగా ఉన్న లైన్లలో వాటిని నిలిపి ఉంచుతున్నారు. దీనివల్ల రైళ్ల నిర్వహణ కష్టమవుతోంది. అయితే ఈ సమస్యలకు పరిష్కారంగా.. జగన్నాథపురాన్ని శాటిలైట్ స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని అధికారులు ప్రతిపాదించారు. అక్కడ పెద్ద కోచింగ్ మెయింటెనెన్స్ డిపోతో పాటు, భారీ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని ఆలోచనలో ఉన్నారు. ఇందుకోసం ఇప్పటికే రూ. 2,800 కోట్లతో ప్రతిపాదనలు రైల్వే బోర్డుకు పంపించారు.ఇదిలా ఉంటే.. విశాఖపట్నంలో రైల్వే యార్డును ఆధునీకరించడానికి డీపీఆర్ సిద్ధమైంది. ఇందులో 5 కొత్త లైన్లు, 10 స్టేబిలింగ్ లైన్లు, అదనపు ప్యాసింజర్ ప్లాట్‌ఫారాలు, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని బోర్డుకు ప్రతిపాదించారు. వీటితో పాటుగా ఫ్లైఓవర్లు, బైపాస్‌లు, ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్‌లను కూడా నిర్మించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు రైల్వే వర్గాలు తెలిపాయి. ఇవన్నీ పూర్తయితే ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలోఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉత్తమ కార్యకర్తకు ఘన సత్కారం

### నీరుకట్టు నాయబ్ రసూల్ కు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**కనిగిరి, డిసెంబర్ 28, క్రైం కౌంటర్** పార్టీ బలోపేతానికి అంకితభావంతో సేవలందించిన కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ నాయకత్వం ముందుకు సాగుతోందని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. 278 బూత్ ఇంచార్జ్‌కు గుర్తింపు పామూరు టౌన్ పరిధిలోని 278 బూత్ ఇంచార్జ్ నీరుకట్టు నాయబ్ రసూల్ ఉత్తమ కార్యకర్తగా ఎంపిక చేసి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచారం, ప్రజలతో అనుసంధానం వంటి కార్యక్రమాల్లో నీరుకట్టు నాయబ్ రసూల్ చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు ఈ అవార్డు లభించడానికి తనతో కలిసి నిరంతరం పనిచేసిన తోటి కార్యకర్తల సహకారం ఎంతో కీలకమని అన్నారు.

## ఉత్తమ కార్యకర్తకు ఘన సత్కారం

### ఇర్రి శ్రీనివాసులు రెడ్డి కు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**కనిగిరి, డిసెంబర్ 28, క్రైం కౌంటర్** పార్టీ బలోపేతానికి అంకితభావంతో సేవలందించిన కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ నాయకత్వం ముందుకు సాగుతోందని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. పామూరు పట్టణ యూనిట్ ఇంచార్జ్ ఇర్రి శ్రీనివాసులు రెడ్డి పార్టీకి చేసిన సేవలకు గాను ఉత్తమ కార్యకర్తగా ఎంపిక చేసి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచారం, ప్రజలతో అనుసంధానం వంటి కార్యక్రమాల్లో ఇర్రి శ్రీనివాసులు రెడ్డి చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు ఈ అవార్డు లభించడానికి తనతో కలిసి నిరంతరం పనిచేసిన తోటి కార్యకర్తల సహకారం ఎంతో కీలకమని అన్నారు.

## నేడు నూతన టిడిపి కార్యాలయం ప్రారంభం .. బొల్లా నరసింహారావు



**పామూరు, డిసెంబర్ 28, క్రైం కౌంటర్** నేడు పామూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహరెడ్డి చేతులమీదుగా నెల్లూరు రోడ్డు బ్రైట్ హాస్పిటల్ ఎదురుగా ప్రారంభం జరుగును కావున తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ,25 గ్రామ పంచాయతీ టిడిపి అధ్యక్షులు, మరియు 25 గ్రామ పంచాయతీల, పరిధిలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు,టిడిపి మహిళ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జీస్, టిడిపి అనుబంధ విభాగాల నాయకులు, అందరూ హాజరై జయప్రదం చేయాలని పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## పామూరు ప్రాంత విద్యార్థులను విదేశాలలో ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ఘనత .. ఎం. జయకుమార్

### గత స్మృతులు నెమరు వేసుకున్న ఈదర హరిబాబు



**పామూరు, డిసెంబర్ 28, క్రైం కౌంటర్** ఒంగోలు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే,ప్రకాశం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు ఒంగోలు నుండి డి.జి.పేట వెళుతూ మార్గమధ్యంలో పామూరులోని సెయింట్ మార్క్స్ అధినేత యం. జయకుమార్ ని పలకరించడానికి పాఠశాలకు రావడం జరిగినది. ఆయన నిర్వహిస్తున్నటువంటి ఎన్టీఆర్ కళాపరిషత్ కు సంబంధించిన జ్ఞాపకాలను హరిబాబు మరియు జయకుమార్ ఇద్దరు గుర్తు చేసుకున్నారు. 2007లో జిల్లాస్థాయిలో జరిగిన కళా పరిషత్ ప్రతిభ పరీక్ష( టాలెంట్ టెస్ట్) లో ప్రథమ ర్యాంకు సాధించినటువంటి సెయింట్ మార్క్స్ విద్యార్థిని జీ.వీ. హేమ సుధ గురించి వాకబు చేశారు. ఈ విద్యార్థిని గురించి ఆయన మాట్లాడుతూ తనలో ఉన్నటువంటి ఆత్మస్థైర్యం, ధృడసంకల్పం ఆ పరీక్ష రాసిన తదనంతరమే తాను గమనించానని చెప్పారు. మరి ఈరోజు ఆ విద్యార్థిని మెడిసిన్, పీ.జీ పూర్తి చేసుకుని పామూరు ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రస్తుతం హైదరాబాదులో ఐ వి ఎఫ్ ట్రైనింగ్ లో ఉన్నారని తెలుసుకొని చాలా సంతోషించారు. 2007 నుంచి 2019 వరకు ప్రతి సంవత్సరం జరిగిన ఎన్టీఆర్ కళా పరిషత్ ఉత్సవాలలో సెయింట్ మార్క్స్ స్కూలు విద్యార్థులు వివిధ రంగాలలో సాధించినమెమెంటోలను ఆఫీసు నందు చూసి ఆయన మురిసిపోయారు. ఈ స్కూలు విద్యార్థులు విద్యలోనే కాదు కల్చరల్ ప్రోగ్రామ్స్ లలో కూడా దిట్టని కొనియాడారు. ఒకప్పుడు పామూరు మారుమూల ప్రాంతమైనప్పటికీ మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి దేశ విదేశాలలో ఒక ఉన్నత స్థాయిలో విద్యార్థులను నిలిపిన సెయింట్ మార్క్స్ మేనేజ్మెంట్ మరియు ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. కొంత విరామం తరువాత గత సంవత్సరం నుండి యధావిధిగా జనవరి 18 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఎన్టీఆర్ కళా పరిషత్ ఉత్సవాలను యధావిధిగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థులు మరియు కళాకారులు సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు.

## ప్రాణాయామంతో అద్భుత. ఫలితాలు:

– చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య



. ప్రాణాయామంతో అనేక అద్భుత ఫలితాలు కలుగుతాయని శారీరక మానసిక ఆరోగ్యం దృఢంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ప్రాణాయామం చేయడం నిత్య జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పేర్కొన్నారు,
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత
శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం.. చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో ఆదివారం నిర్వహించిన బాలవిహార్ శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో పాటు పిల్లలు పెద్దలు
ప్రతి ఒక్కరు ప్రాణాయామం చేయవచ్చని వివరించారు. చక్కటి ఆరోగ్య సాధనకు ప్రాణాయామం ఒక సాధనమని పేర్కొన్నారు, తల్లిదండ్రులు ఉదయం సాయంత్రం పిల్లల చేత రామాయణం భారతం భగవద్గీత శ్లోకాలను పలికించడం ద్వారా చక్కటి ఉచ్చారణ అలవడ డంతోపాటు జ్ఞాపకశక్తి మరింత వృద్ధి చెందుతుందని పవిత్ర చైతన్య వివరించారు,
విద్యార్థులు భగవద్గీత హనుమాన్ చాలీసా శ్లోకాలను అప్పగించారు,
శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ధర్మకర్తల మండలి ప్రతినిధులు సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించారు.

**.ప్రాణాయామంతో అద్భుత. ఫలితాలు:**

– చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య

ఒంగోలుక్రై%శీ% కౌంటర్ ప్రతినిధి,ప్రాణాయామంతో అనేక అద్భుత ఫలితాలు కలుగుతాయని శారీరక మానసిక ఆరోగ్యం దృఢంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ప్రాణాయామం చేయడం నిత్య జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పేర్కొన్నారు,
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత
శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం.. చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో ఆదివారం నిర్వహించిన బాలవిహార్ శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో పాటు పిల్లలు పెద్దలు
ప్రతి ఒక్కరు ప్రాణాయామం చేయవచ్చని వివరించారు. చక్కటి ఆరోగ్య సాధనకు ప్రాణాయామం ఒక సాధనమని పేర్కొన్నారు, తల్లిదండ్రులు ఉదయం సాయంత్రం పిల్లల చేత రామాయణం భారతం భగవద్గీత శ్లోకాలను పలికించడం ద్వారా చక్కటి ఉచ్చారణ అలవడ డంతోపాటు జ్ఞాపకశక్తి మరింత వృద్ధి చెందుతుందని పవిత్ర చైతన్య వివరించారు,
విద్యార్థులు భగవద్గీత హనుమాన్ చాలీసా శ్లోకాలను అప్పగించారు,
శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ధర్మకర్తల మండలి ప్రతినిధులు సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## ఉత్తమ కార్యకర్తకు ఘన సత్కారం

### చిన్న హాజరత్‌కు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**కనిగిరి, డిసెంబర్ 28, క్రైం కౌంటర్** పార్టీ బలోపేతానికి అంకితభావంతో సేవలందించిన కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ నాయకత్వం ముందుకు సాగుతోందని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. 272 బూత్ ఇంచార్జ్‌కు గుర్తింపు పామూరు టౌన్ పరిధిలోని 272 బూత్ ఇంచార్జ్ చిన్న హాజరత్‌కు ఉత్తమ కార్యకర్తగా ఎంపిక చేసి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచారం, ప్రజలతో అనుసంధానం వంటి కార్యక్రమాల్లో చిన్న హాజరత్ చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నాయకులు తెలిపారు.

# నిబంధనలను పాటించకపోతే కఠినచర్యలు..

## డిఎస్పి సిహెచ్ బాలసుబ్రమణ్యం

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** డిసెంబర్31రాత్రి నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి కందుకూరు సబ్ డివిజన్ లోని కందుకూరు టౌను, కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం , వివిపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయా సెంటర్లలో పికెట్లు ఏర్పాటు చేశామని డి.ఎస్.పి బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. పెట్రోలింగు నిర్వహించడం డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. రోడ్లమీద కేకులను కట్ చేస్తూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తూ ప్రజలకి ఇబ్బంది కలిగించే 'వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. రోడ్డు మీదగానీ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై చట్టపరమైన
చర్యలను తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా, డీజేలు ఉపయోగించిన, సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించిన వాటిని సీజ్ చేసి,సంబందించిన వారిపై కేసులను నమోదు చేస్తామని తెలియజేశారు. రాత్రి వాహనాలకు సైలెన్సర్ తీసివేసి రైడ్ నిర్వహించిన, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపిన మైనర్స్ వాహనాలను నడిపిన తాగి వాహనాలను నడిపితే వాహనాలను సీజ్ చేసి కోర్టు%శ్రీశీ% హాజరపరుస్థామని ఆయన చెప్పారు. వాహనాలను




వేడుకలలో ఉత్సవాలు, ఊరేగింపులు, నిషేదించామని తెలిపారు. నూతన సంవత్సరము వేడుకలలో ఎవరైనా అనుమతి లేకుండా బాణ సంచా కాల్చినట్లు అయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ῃ దేవాలయాలకు, ప్రార్థన మందిరాలకు వెళ్లేటప్పుడు ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారు? ఎక్కడికి వెళుతున్నారు అనేది వారిపై నిఘా పెట్టాలని చెప్పారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ పి.రాజాబాబు


**ఒంగోలు, క్రై%శీ% కౌంటర్ ప్రతినిధి,** రెవిన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఈ దిశగా ప్రతి సోమవారం కలెక్టరేట్ లో జరిగే ' మీకోసం ' కార్యక్రమంలో ప్రత్యేకముగా ' రెవిన్యూ క్లినిక్ ' ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాల ప్రకారం ఈనెల 29వ తేదీ నుంచి ' మీకోసం ' కార్యక్రమంలో రెవిన్యూ అంశాలకు సంబంధించి వచ్చే అర్జీల పరిష్కారానికి ఐదు ప్రత్యేక టేబుళ్ళు ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా ఆర్.ఓ.ఆర్, పాస్ పుస్తకము, ఆర్.ఓ.ఎఫ్.ఆర్, ఏజెన్సీ భూములు, రీ సర్వే టేబుళ్లు ఏర్పాటు చేసి సంబంధిత రికార్డును కూడా అందుబాటులో ఉంచుతారు. రెవిన్యూ క్లినిక్ లో ప్రత్యేకంగా రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. అందులోని సిబ్బంది అర్జీదారుతో మాట్లాడి సమస్య ఏమిటో తెలుసుకుని సంబంధిత టేబుల్ వద్దకు అర్జీదారును పంపుతారు. అన్ని పరిశీలించాక భూమి స్వభావము, సమస్య, దాని పరిష్కారానికి చేపట్టే కార్యాచరణ ( ఏ.టి.టి )తో కూడిన రిపోర్టును అర్జీదారుకు అందజేస్తారు. ఒకవేళ సమస్య సివిల్ అంశానికి సంబంధించినది అయితే న్యాయపరమైన సలహా కూడా అందిస్తారు. రెవిన్యూ క్లినిక్ కు వచ్చే తీవ్రమైన అంశాలు, న్యాయపరమైన వ్యవహారాలపై జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, తహసీల్దార్ స్థాయిలో చర్చలు జరిపి పరిష్కారం చూపుతారు. ప్రతిరోజూ ఉదయం కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఈ రెవిన్యూ క్లిక్ పిటిషన్లపై సమీక్షిస్తారని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులు సరైన చర్య తీసుకున్నారని నిర్ధారించుకున్నాకే ఈ పిటిషన్ ను ముగిస్తామని కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఈ విధంగా ప్రత్యేక దృష్టి సారించినందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# వడిశలేరు... పందాల హెూరు!

**వడిశలేరులో రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల, గుర్రపు పరుగు పందాలు**

**ప్రారంభించిన మంత్రి దుర్గేష్**

**పాల్గొన్న ప్రజాప్రతినిధులు**



**క్రైం కౌంటర్ న్యూస్ :** రంగంపేట, డిసెంబరు 28: సంక్రాంతికి ముందే పండుగ వాతావరణం వచ్చి ందని రాష్ట్ర సినిమా ఆటోగ్రఫీ మం త్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు గ్రామంలో గన్నివారి తోటలో గన్ని సత్యనారాయణమూర్తి స్మారకార్థం జీఎస్ఎల్ అధినేత గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహిం చిన 7వ రాష్ట్రస్థాయి గుర్రపు,ఎడ్లబండ్ల పరుగు పందా లను ఉదయం 7.30 గంటలకు మంత్రి ప్రారంభించి మాట్లాడారు. స్వయంగా గుర్రం మీద ఎక్కి తిరిగారు. ఎడ్ల బండ్ల పరుగు పందాలు మన గ్రామీ ణ సంస్కృతికి అద్దం పడతాయని.. రైతు జీవితం, సంప్రదాయాలు, ఐక్యతను ఈ పోటీలు ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఎడ్లు వ్యవసాయానికి ప్రాణం. వాటి సంరక్షణతో పాటు గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరం గా ఉండి క్రీడలు, సంస్కృతి వైపు అడుగులు వేయాలన్నారు. బహుమతి ప్రదానోత్సవానికి విచ్చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పండగల్లో పశువులను పూజించడం కూడా అంతర్భాగం అన్నారు. అధు నాతన వైద్యం అందిస్తూ కూడా పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం, ప్రకృతిని పరిరక్షించడం కోసం డాక్టర్ గన్ని భాస్కరరావు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. సుమారు 10 వేల మంది వస్తారని అంచనావేస్తే దాని కి పదిరెట్లు మంది జనాలు వచ్చినా అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన పోలీసులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, మాజీ ఎంపీ మాగంటి భరత్, తీగలరాజా, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవిం దు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎడ్లబళ్ల పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి బహుమతులు అందించగా, గుర్రపు పోటీల్లో విజేతలకు గన్ని భాస్కరరావు, గన్ని కృష్ణ నగదు బహుమతులు అందించారు.

**విజేతలు వీరే** ఎడ్లబండ్ల పోటీల్లో సీనియర్ విభాగంలో...

మొదటి స్థానం మలిరెడ్డి అన్నపూర్ణ (జి.మేడపాడు) బుల్లెట్, ద్వితీయస్థానం కోరా శృతిచౌదరి (గుమ్మిలేరు) హెూండాషైన్ 125

తృతీయస్థానం కోరా శృతిచౌదరి (గుమ్మిలేరు, కోనసీమ) హెూండాషైన్ 100.

జూనియర్ విభాగంలో..

మొదటి స్థానం గెడ్డం అప్పారావు (చౌడవాడ, అనకాపల్లి) బుల్లెట్

ద్వితీయస్థానం కొండేటి పద్మ (కంకటపాలెం) హెూండాషైన్ 125

తృతీయస్థానం మురుకుర్తి శంకరరావు (బి.కొత్తూరు, అనకాపల్లి)హెూండాషైన్ 100సీసీ.

గుర్రపు పరుగు పందెంలో విజేతలు...

1 మణికంఠ (జెస్సి), (చేనుల అగ్రహారం, అనకాపల్లి - 40,000

2. ఎల్లపు జగదీష్ (యలమంచిలి)- 30,000

3.చోడమాంబిక (విక్రమ్) (చేనుల అగ్రహారం, అనకాపలి- 25,000

4.సింగపూర్ సత్యనారాయణ (శక్తి) విజయనగరం జిల్లా కొట్టపాడు మండలం తలారి గ్రామం -20,000

5.మోదమాంబ మురగన్ (అనుకుపాలెం, అనకాపల్లి )-15,000

6.ఎల్లపు జగదీష్ (సోమలింగపాలెం, అనకాపల్లి)- 10,000

7.శివరాజు బ్రదర్స్ (కోటనందూరు)- 10,000 వారికి నగదు బహుమతులు అందుకున్నారు.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

**సీఐఐ ఇన్వెస్టర్స్ మీట్‌లో 11 కంపెనీలతో ఒప్పందాలు**

**నక్కపల్లి మండలంలో బొమ్మల తయారీ పార్కు**

**రాంబిల్లి మండలంలో రిలయన్స్ సాఫ్ట్ డ్రింక్స్, జ్యూస్ ప్లాంట్**

**ఇదే మండలంలో సోలార్ పరికరాల తయారీ పరిశ్రమరాక**

**నక్కపల్లి మండలంలో ప్రైవేటు స్టీల్ ప్లాంట్‌కు మౌలిక వసతుల పనులు**

**అచ్యుతాపురం మండలంలో ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ పవర్ ప్రాజెక్టు**

**ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ పార్కు**




**క్రైం కౌంటర్ న్యూస్ :** జిల్లాలో పారిశ్రామిక ప్రగతి పరుగులు తీస్తున్నది. విశాఖపట్నంలో ఇటీవల నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో (సీఐఐ ఇన్వెస్టర్స్ మీట్) జిల్లాలో 11 పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఆయా కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నారు. ప్రతి అసెంబ్లీ నియోకవర్గానికి ఒకటి చొప్పున ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో అధికారులు స్థలాలను ఎంపికచేస్తున్నారు. మరోవైపు నక్కపల్లి మండలంలో బల్క్‌డ్రగ్ పార్కు పనులు, ప్రైవేటు స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన కారిడార్ భూముల్లో మౌలిక సదుపాయాల పనులు వేగంగా సాగుతున్నాయి.

జిల్లాలోని ఎలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాల్లో రానున్న కాలంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. అచ్యుతాపురం మండలంలో ఇప్పటికే ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ ప్రాజెక్టు పనులు ఇప్పటికే మొదలయ్యాయి. నక్కపల్లి మండలంలో ప్రైవేటు రంగంలో 'ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్స్' కంపెనీలు సంయుక్తంగా ఒక లక్షా 47 వేల కోట్ల రూపాయలతో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కంపెనీ మొదటి దశ పనులకు అవసరమైన భూమిని ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. ఈ భూముల్లో మౌలిక వసతుల కల్పన పనులు జరుగుతున్నాయి. ఇదే మండలంలో బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటు పనులు కూడా మొదలయ్యాయి. నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు రెండు కంపెనీలు ముందుకురాగా.. ప్రభుత్వం భూములు కేటాయించింది. ఎర్త్ మూవర్స్ యంత్రాలు, విడిభాగాలను తయారుచేసే 'డోజ్కో' కంపెనీ ఏర్పాటుకు గత నెలలో శంకుస్థాపన కూడా జరిగింది. ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ ఏర్పాటుకు ఒక ప్రైవేటు సంస్థ ముందుకు వచ్చింది.

నక్కపల్లి మండలంలో గ్లోబల్ టాయ్స్ తయారీ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం 581.39 ఎకరాలు కేటాయించింది. ఇందులో 497.43 ఎకరాలు ఉపమాకలో, 83.78 ఎకరాలు సీహెచ్ లక్ష్మీపురంలో వున్నాయి. ఈ మేరకు నవంబరు మూడో వారంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఉత్తర్వు జారీ చేశారు.

పారిశ్రామిక దిగ్గజం ముఖేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) అనకాపల్లి జిల్లాలో సాఫ్ట్ డ్రింక్స్, జ్యూస్‌లు, ప్యాకేజింగ్ డ్రింకింగ్ వాటర్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎకరా రూ.40 లక్షల చొప్పున రాంబిల్లి మండలం కృష్ణంపాలెంలో 30 ఎకరాలు కేటాయించింది. ఈ పరిశ్రమపై రూ.784 కోట్లు వెచ్చించనున్నట్టు రిలయన్స్ గ్రూపు వెల్లడించింది.

'రెన్యూ ఎనర్జీ గ్లోబల్ పీఎల్‌సీ' అనే సంస్థ రూ.3,999 కోట్లతో రాంబిల్లిలో ఇంటిగ్రేటెడ్ సోలార్ ఇన్‌గాట్ అండ్ వేఫర్ తయారీ ప్లాంటు ఏర్పాటుకు ముందుకువచ్చింది. ఆరు గిగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటుచేసే ఈ ప్లాంటు కోసం రాంబిల్లి మండలంలో ప్రభుత్వం భూమిని కేటాయించింది. వచ్చే ఏడాది మార్చినాటికి పనులు ప్రారంభించి 2028 జనవరినాటికి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభిస్తుంది.

నియోజకవర్గానికి ఒక ఎంఎస్‌ఎంఈ పార్కు

యువత ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలస పోకుండా స్థానికంగానే ఉపాధి, ఉద్యోగావకాశాలు పొందేలా కూటమి ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) పార్కుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రతి నియోజకవర్గంలో సుమారు 100 ఎకరాల్లో ఈ పార్కులను అభివృద్ధి చేయాలని ఆదేశించడంతో ఇందుకు అవసరమైన భూములను జిల్లా అధికారులు సేకరిస్తున్నారు. అనకాపల్లి నియోజకవర్గానికి సంబంధించి అనకాపల్లి మండలం కోడూరులో 70 ఎకరాల విస్తీర్ణంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ పార్కు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, వీధిదీపాలు, నీటివసతి కల్పించేందుకు రూ.6 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. ఇక్కడ సుమారు 250 పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం కాగా ఇప్పటికే 180 మందికిపైగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం వీరికి ప్లాట్‌లను కేటాయించారు. ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో ఇప్పటికే ఉన్న ఏపీఐఐసీ సెజ్ భూమిలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంపెక్స్‌ను నిర్మించాలని నిర్ణయించారు. ప్రతి బ్లాక్‌లో ఒక్కొక్కటి 1,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు బ్లాకుల్లో సుమారు 80 కాంప్లెక్స్‌లు నిర్మించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పారిశ్రామిక వేత్తలకు ఇక్కడ ప్లాట్‌లను కేటాయిస్తున్నారు. పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని పరవాడలో ఏపీఐఐసీ సెజ్ ఫేజ్-2లో భాగంగా ఎంఎస్ఎంఈ ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలం రాచపల్లి రెవెన్యూలో ఏపీఐఐసీకి చెందిన భూముల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గత నెలలో శంకుస్థాపన చేశారు. చోడవరం నియోజకవర్గం బుచ్చెయ్యపేట మండలంలో స్థలాన్ని గుర్తించారు. ప్రయత్నాలు జరుగుతున్నాయి. మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడు మండలం ఆర్లి, చింతలపాలం, గుల్లేపల్లి గ్రామాల్లో భూములను గుర్తించారు.

# పంట పండింది! రైతులకు కూటమి ప్రభుత్వం భరోసా

**రైతుల బ్యాంకు ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ సొమ్ములు**

**వ్యవసాయానికి జవసత్వాలు**

**రైతు గ్రూపులకు కిసాన్ డ్రోన్‌లు.. ఉద్యాన పంటలకు చేయూత**

**బిందు సేద్యం అమలుతో మెట్ట ప్రాంత రైతులకు తీరిన కష్టాలు**

**24 గంటల్లోనే ధాన్యం సొమ్ములు రైతుల ఖాతాల్లోకి.. రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు**

**క్రైం కౌంటర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంతో రైతుల కష్టాలు తీరాయి. జిల్లాలో రైతులకు ఈ ఏడాది కాస్త బాగుందనే చెప్పవచ్చు. ఈ ఏడాది అన్ని పంటలు బాగానే పండాయి. రైతులకు భరోసా ఇచ్చేలా అన్నదాత సుఖీభవ సొమ్ములు అందించారు. రబీ, ఖరీఫ్‌లలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఇబ్బందులు తీరాయి. ధాన్యం అమ్మిన 48 గంటలలోపు సొమ్ములు బ్యాంకుల్లో జమ అవుతున్నాయి. ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా వ్యవసాయ పంటలపై ప్రభావం అంతంత మాత్రంగానే పడింది. జిల్లాలో వ్యవసాయ సాగులో రైతులకు ప్రభుత్వం ఇచ్చిన చేయూత, రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను ఓ సారి మననం చేసుకుందాం.

జిల్లాలో వ్యవసాయ సాగు సజావుగా సాగుతోంది. జిల్లాలో గత రబీలో 2,02,000 ఎకరాల్లో రబీ పంటలు సాగు చేయగా ఇందు లో వరి సాగు 93 వేల ఎకరాల్లో సాగింది. ఎకరానికి 42 బస్తాలు (75 కేజీలు) దిగుబడు లు లభించాయి. మిగిలిన పంటల సాగు కూడా సజావుగా సాగింది. జిల్లాలో ఖరీఫ్‌లో 2,27,000 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా ఇందులో వరి పంట 2,10,000 ఎకరాల్లో సాగు చేశారు. దిగుబడులు ఆశాజనకంగానే ఉన్నా యి. రబీ సీజన్‌లో (2025%-%26) 2.38 లక్షల ఎకరాల్లో రబీ పంటలు సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉ ద్యాన పంటలకు ప్రభుత్వం చేయూత నివ్వడంతో రైతులు ఉద్యాన పంటల సాగుపై మొగ్గు చూపుతు న్నారు. 'రైతన్న మీకోసం' పేరిట వ్యవసాయ శాఖ సిబ్బంది రైతుల ఇళ్లకు వెళ్లి వారి ఇబ్బం దులను తెలుసుకోవడం రైతులకు ఎంతో మేలు కలుగుతోంది.

అన్నదాత సుఖీభవ సొమ్ములు జమ

రైతులకు భరోసా గా ఈ ఏడాది అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2వ తేదీన ప్రారంభించి ఇప్పటికే రెండు విడత లుగా ఒక్కొక్క రైతుకు రూ.14 వేలు అందించిం ది. ఈ నిధులలోనే పీఎం కిసాన్ సొమ్ములను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఆగస్టు 2వ తేదీన లక్షా 60,968 మంది రైతులకు అన్న దాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులను జిల్లా మొత్తం మీద రూ.107.08కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఇందులో అన్నదాత సుఖీభవ కింద రూ. 80.48 కోట్లు, పీఎం కిసాన్ కింద రూ. 26.59 కోట్లు అందించారు. రెండో విడతగా నవంబరులో 1,60,968 మంది రైతు లకు అన్నదాత సుఖీభవ నిధులు రూ.80.48 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ. 25.75 కోట్లు మొత్తం రూ. 106.23 కోట్లు జమ చేసింది. మొదటి విడతగా రూ.7 వేలు, రెండవ విడతగా రూ.7వేలు రైతులకు అందజేశారు. మిగిలిన సొమ్ములు రూ.6 వేలు వచ్చే నెలలో రైతులకు అందిస్తారని తెలుస్తోంది.

రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం సొమ్ములు చెల్లింపులో రైతు లకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించింది. రబీ, ఖరీఫ్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం కొను గోళ్లు చేయడమే కాకుండా రైతులకు 24 గంట ల్లోపు చెల్లింపులు జరగడంతో రైతులలో ఆనం దం వెల్లివిరిసింది. 2024%-%25 రబీలో 20,526 మంది రైతుల నుంచి 2,52,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు రూ.582 కోట్లు చెల్లించారు. 2025%-%26 ఖరీ ఫ్‌లో ఇప్పటివరకు 40,739 మంది రైతుల నుంచి రూ.785.04 కోట్లు విలువైన 3,46,074 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా 24 గంటలల్లోపే ధాన్యం సొమ్ములు వారి బ్యాంకు ఖాతాలకు జమ అవుతున్నాయి.రైతులకు ప్రోత్సాహకాలు

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు రూ.3.50 కోట్లు విలువైన పవర్ ట్రిల్లర్లు, రోటో వీటర్లు, స్ప్రేయర్లు, ట్రాక్టరు కల్టివేటర్లు, నాగళ్లు సబ్సిడీపై అందజేశారు. కొత్తగా కిసాన్ డ్రోన్ టెక్నాలజీని తీసుకువచ్చి రూ. 5.20 కోట్లతో 52 రైతు గ్రూపులకు కిసాన్ డ్రోన్‌లు సబ్సిడీపై అందించడమే కాకుండా 52 మంది పైలెట్లుకు శిక్షణ ఇచ్చారు. ఉద్యాన పంటలకు రాయితీలు ఇవ్వటమే కాకుండా జిల్లాలో కొత్తగా కోకో పంటలో నాణ్యత పెంచ డం కోసం ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా 4 మోడల్స్‌లో జిల్లాలో కోకో రైతులకు వివిధ ఉపకరణాలను అందించడానికి రూ.2.13 కోట్లు మంజూరు చేశారు. ఆయిల్ పామ్‌కు ధర పెరగడం, ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు ఇవ్వడంతో చాలామంది రైతులు పామాయిల్ సాగువైపు మొగ్గు చూపుతున్నారు. ఇక మెట్ట మండలాల్లో రైతులకు ప్రోత్సాహాన్ని కల్పించేలా బిందుసేద్యం, తుంపర్ల సేద్యానికి రాయితీలు ఇచ్చారు. ఈఏడాది బిందు సేద్యానికి 4,800 హెక్టార్లకు సంబంధించి 12 వేల మంది రైతులు రిజిస్టరు చేసుకున్నారు. ఇందులో 48 హెక్టార్లలో తుంపర్ల సేద్యానికి దరఖాస్తు చేసుకున్నారు.

కౌలు రైతులకు చేయూత

జిల్లాలో 75 వేల కౌలు రుణ అర్హత కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకుని ఇప్పటి వరకు 64 వేలు కౌలు రుణ అర్హత కార్డులను మంజూరు చేసింది. వారికి రూ.110 కోట్లు రుణాలుగా అందించారు. కౌలు రైతులకు ఈ ఏడాది ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ నిధులు అందక పోవడం గమనార్హం. అయితే వీరికి అన్నదాత సుఖీభవ నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది.

జూలై, ఆగస్టు నెలల్లో మందగించిన వర్షాలు

జిల్లాలో ఈ ఏడాది రెండు నెలలు అంటే జూలై, ఆగస్టు నెలల్లో వర్షాలు కొంత మందగించాయి. అయితే సెప్టెంబరులో వరుస అల్పపీడనాలు ప్రభావం వల్ల సా?ధారణం కంటే మించి వర్షాలు కురియడంతో వ్యవసాయం గట్టెక్కింది. జూన్‌లో సాధారణ వర్షపాతం 111.9 మిల్లీమీటర్లు కాగా 182.1 మిల్లీ మీటర్లు , జూలైలో సా?ధారణ వర్షపాతం 242.1 మిల్లీ మీటర్లు కాగా 187.9 మిల్లీ మీటర్లు (మైనస్ 22.4శాతం) , ఆగస్టులో సాధారణ వర్షపాతం 239.4 మిల్లీ మీటర్లు కాగా 237 మిల్లీ మీటర్లు (మైనస్ 2.4శాతం), సెప్టెంబరులో సాధారణ వర్షపాతం 172.5 మిల్లీ మీటర్లు కాగా 197.9 మిల్లీ మీటర్లు వర్షపాతాలు నమోదయ్యాయి.

మొంథా తుఫాను ఎఫెక్ట్


అక్టోబరు చివరి వారంలో మొం?థా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వ్యవసాయ, ఉ ద్యాన పంటలకు స్వల్పంగా నష్టం వాటిల్లింది. జిల్లాలో 14,110 ఎకరాల్లో వరి, మినుము పంటలకు సంబంధించి 11,574 మంది రైతులకు రూ.13.26కోట్లు పంట నష్టం వాటిల్లింది. ఉద్యాన పంటలకు 44 ఎకరాల్లో రూ.56 లక్షల నష్టం వాటిల్లింది. యూరియా కష్టాలు ఈ ఏడాది రబీ, ఖరీప్ సీజన్‌లలో యూరియా కష్టాలు ఎదురయ్యాయి. రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పరిస్థితులు ఏర్పడ్డాయి. జిల్లా యంత్రాంగం సకాలంలో స్పందించడంతో యూరియా కష్టాలను తీరాయి. రైతులకు సకాలంలో యూరియాను అందించడమే కాకుండా యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా నియంత్రించగలిగారు. ప్రస్తుత రబీ సీజన్‌లో యూరియా కష్టాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లాలో నానో యూరియా, నానో డీఏపీ వంటి సంప్రదాయ ఎరువులు వినియోగించాలని వ్యవసాయ శాఖాధికారులు సూచిస్తున్నారు. మొత్తంగా ఈ ఏడాది వ్యవసాయం బంగారు పంటగానే కొనసాగింది. రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలతో రైతుల్లో వ్యవసాయ పంటల సాగు గిట్టుబాటు అవుతుందనే నమ్మకం కలిగింది.

# సినిమా



## ఈ కర్లీ హీరోయిన్ తమ్ముడు కూడా టాలీవుడ్ లో క్రేజీ హీరో.

తెలంగాణ ప్రాంతానికి చెందిన శాన్వి మేఘన చిరంజీవి నటించిన సైరా నరసింహారెడ్డి సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. ఈ సినిమాలో ఆమె ఓ చిన్న పాత్రలో తళుక్కుమంది. ఆ తర్వాత 2019 లోనే బిలాల్ పూర్ పోలీస్ స్టేషన్ సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పిట్ట కథలు, పుష్పక విమానం, ప్రేమ విమానం, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, టుక్ టుక్, కుటుంబస్థాన్ తదితర సినిమాలతో తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువైపోయింది. తన క్యూట్ యాక్టింగ్, ఎక్స్ ప్రెషన్స్ తో యూత్ కు ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో శాన్వీకి ఓ రేంజ్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. తను షేర్ చేసే ఫొటోలు,వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుంది. అన్నట్లు శాన్వీ తమ్ముడు కూడా టాలీవుడ్ లో క్రేజీ హీరో అన్న విషయం చాలా మందికి తెలియదు. ఇటీవలే అతను నటించిన మొదటి సినిమా రిలీజై సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. దీంతో శాన్వీ సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఇంతకీ ఆ హీరో ఎవరంటే వంశీ పూజిత్. ఇటీవల క్రిస్మస్ కానుకగా పతంగ్ అనే సినిమా రిలీజైన సంగతి తెలిసిందే. చిన్న సినిమా ట్యాగ్ తో ప్రేక్షకుల ముందుక వచ్చిన ఈ సినిమా మంచి విజయం సాధించింది. హైదరాబాద్ సంస్కృతి, గాలి పటాల నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీ యూత్ ను బాగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో నటించింది అందరూ కొత్త వాళ్లే.అందులో వంశీ పూజిత్, ప్రణవ్ కౌశిక్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక వంశీ విషయానికి వస్తే.. పూర్తిచేసి సినిమాల్లోకి వచ్చాడు. గతంలో బ్లాక్ కాఫీ అనే ఒక షార్ట్ ఫిలిం లో నటించి అందరి దృష్టిని ఆకట్టుకున్నాడు. తన ప్రతిభకు ప్రతీకగా అవార్డు కూడా అందుకున్నాడు. ఇప్పుడు పతంగ్ సినిమాతో హీరోగానూ సక్సెస్ కొట్టాడు.





## పల్లీలు ఎవరు తినకూడదో తెలుసా..? తింటే సమస్యే

వేరుశెనగ తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. అనేక దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. ఈ ప్రయోజనాలు ఉన్నప్పటికీ, వేరుశెనగకు అనేక ప్రతికూలతలు కూడా ఉన్నాయి. వేరుశెనగకు అలెర్జీ ఉన్నవారు వాటిని తినకుండా ఉండాలని చెబుతున్నారు. ఎందుకంటే అవి గొంతు నొప్పి, చర్మ సమస్యలు, జీర్ణ సమస్యలు, శ్వాస ఆడకపోవడానికి కారణమవుతాయి. కొంతమందికి పల్లీలు పడవు. వీరికి పల్లీలు తినగానే వాంతులు, పెదాలు ఉబ్బడం, నాలుక మొద్దుబారిపోవడం, గొంతు వాచినట్లుగా అవ్వడం జరుగుతుంది. ఇలాంటి వారు పల్లీలకు దూరంగా ఉండటం మేలు.

ఆస్తమా వంటి శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు పల్లీలు తినకపోవడమే మంచిది. ఇది ఈ సమస్యలను మరింత పెంచుతుంది. అందుకే శ్వాస సమస్యలు ఉంటే జీడిపప్పు, బాదం, గుమ్మడి గింజలు వంటివి తినడం మేలు. పల్లీలు తినగానే కొంతమందికి చర్మంపై ర్యాషెస్ వస్తాయి. ఇలా దద్దుర్లు వస్తే కూడా పల్లీలకు వీలైనంత దూరంగా ఉండటం మేలు.

ఫ్యాటీ లివర్ వంటి కాలేయ సంబంధ సమస్యలు ఉన్నవారు కూడా పల్లీలు తినొద్దు. ఎందుకంటే పల్లీలు లివర్‌లో కొవ్వు పెంచి సమస్యను తీవ్రతరం చేస్తాయి. రక్తం పల్చబడటం కోసం కొంతమంది మెడిసిన్ వాడుతుంటారు. ఇలాంటి వారు పల్లీలు తీసుకోకపోవడమే మంచిది. పల్లీలలో ప్రోటీన్ చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది కిడ్నీ సమస్యలను మరింత పెంచుతుంది. అందుకే దీర్ఘకాల కిడ్నీ సమస్యలు ఉన్నవారు పల్లీలకు దూరంగా ఉండాలి. పల్లీలు ఎక్కువగా తింటే బరువు పెరగడం, జీర్ణ సమస్యలు, కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే పల్లీలను మితంగా తీసుకోవడం మంచిది.

ఉడికించిన లేదా వేయించిన పల్లీలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కానీ ఉప్పు కలిపిన, డీప్ ఫ్రై చేసిన పల్లీలు అస్సలు తినకూడదు. ఆరోగ్యంగా ఉన్నవారు రోజుకు 50గ్రాముల పల్లీలు తినడం మంచిది. బరువు తగ్గాలని చూసేవారు రోజుకు 30గ్రాములకు మించి పల్లీలు తీసుకోకపోవడమే మంచిది.



## రోజుకు మూడు గుడ్లు తింటే ఏమౌతుందో తెలుసా..?

ఆదివారం, సోమవారం అని కాదు.. ప్రతిరోజూ గుడ్లు తినమని పోషకాహార నిపుణులు పదే పదే చెబుతూనే ఉంటారు. కానీ, ఇటీవల కాలంలో గుడ్లు క్యాన్సర్‌కు కారణమవుతాయనే భయం విస్తృతంగా ప్రచారమవుతోంది. కానీ, %ఖీూూా×% ఈ భావనను తోసిపుచ్చింది. అయినప్పటికీ, కొంతమంది ఇప్పటికీ వాటిని తినడానికి భయపడుతున్నారు. దీనికి తోడు కొంతమంది పోషకాహార నిపుణులు గుడ్డు పచ్చసొన తినడం గురించి అపోహలను వ్యాప్తి చేశారు. ఫలితంగా చాలా మంది ప్లేట్స్ నుండి ఈ కంఫర్ట్ ఫుడ్ అదృశ్యమైంది. అయితే, డాక్టర్ శుభం వాట్స్ ఈ అపోహను బహిరంగంగా ప్రస్తావించారు. అతను ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక రీల్‌ను షేర్ చేశాడు. గుడ్లు తినడం వల్ల ఏమౌతుందో కొన్ని వాస్తవాలను వెల్లడించారు.గుడ్డు పచ్చసొనను రాక్షసంగా చూపించడం పోషకాహార నిపుణులు చేసే అతిపెద్ద మోసం అని డాక్టర్ వాట్స్ వివరించారు. మీ కాలేయం మీ శరీరంలోని 80శాతం కొలెస్ట్రాల్‌ను ఉత్పత్తి చేస్తుంది. గుడ్డు పచ్చసొన నుండి మీకు లభించే ఆహార కొలెస్ట్రాల్ రక్త కొలెస్ట్రాల్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. 150,000 మందిపై జరిపిన ఒక పెద్ద అధ్యయనంలో ప్రతిరోజూ గుడ్డు తినడం వల్ల గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడమే కాకుండా, లుటీన్, కొల్లాజెన్, గుండె, కాలేయం, మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే ముఖ్యమైన విటమిన్లు అధికంగా ఉండే %ఎఊూ% (మంచి కొలెస్ట్రాల్) కూడా మెరుగుపడుతుందని స్పష్టంగా తేలింది. అసలైన సమస్య పచ్చసొన కాదు, వంట చేసే విధానం అంటున్నారు. చాలా మంది వెన్న, క్రీమ్, ఎక్కువ నూనెతో గుడ్లను తయారు చేసి తింటూ ఉంటారు. ఆపై తమకు సమస్య ఉందని చెప్పుకుంటారు. మీరు ఆరోగ్యకరమైన, మధుమేహం లేని, అధిక రక్తపోటు లేని పెద్దలైతే మీరు ప్రతిరోజూ మూడు గుడ్లు సులభంగా తినవచ్చు అంటున్నారు.చాలా సంవత్సరాలుగా గుడ్డు సొనలు గుండెకు హానికరమని భావించేవారు. కానీ, ఆధునిక శాస్త్రం ఈ అపోహను పూర్తిగా తోసిపుచ్చింది. వాస్తవానికి, కాలేయం మన శరీరంలోని కొలెస్ట్రాల్‌లో ఎక్కువ భాగాన్ని ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల గుడ్డు సొనల నుండి వచ్చే ఆహార కొలెస్ట్రాల్ రక్త కొలెస్ట్రాల్ స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపుతుందని చెప్పారు.

## టీమిండియా మెరుపులు.. నాలుగో టీ20 కూడా మనదే..

ఆదివారం శ్రీలంక ఉమెన్స్‌తో జరిగిన నాలుగో టీ20లో కూడా టీమిండియా ఉమెన్స్ గెలుపు జెండా ఎగురవేసింది. తిరువనంతపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 30 పరుగులతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 221-2 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 191-6 పరుగులే చేసింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఇప్పటికే జరిగిన మూడు టీ20ల్లో భారత్ గెలవగా.. నాలుగో టీ20 కూడా తన ఖాతాలో వేసుకుంది. దీంతో శ్రీలంకపై 4-0 ఆధిక్యంతో కొనసాగుతోంది.

స్మృతి మంధాన రికార్డ్

ఈ మ్యాచ్‌లో స్మృతి మంధాన 80, షెఫాలీ వర్మ 79 పరుగులతో రాణించి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌తో స్మృతి మంధాన అంతర్జాతీయ క్రికెట్‌లో మరో రికార్డు సాధించింది. అంర్జాతీయ క్రికెట్‌లో 10 వేల పరుగులు పూర్తి చేసుకుంది. దీంతో 10 వేల పరుగులు చేసిన రెండో భారత మహిళా బ్యాటర్‌గా నిలిచింది. తొలుత భారత్ బ్యాటింగ్‌కు దిగగా.. స్మృతి మంధాన 48 బంతుల్లో 80, షపాలీ వర్మ 46 బంతుల్లో 79, రిచా ఘోష్ 16 బంతుల్లో 40, హర్మన్ ప్రీత్ కౌర్ 10 బంతుల్లో 16 పరుగులు చేశారు. దీంతో భారత్ మొత్తం 20 ఓవర్లకు 221-2 పరుగులు చేసింది.




## గౌతమ్ గంభీర్ అవుట్..లక్ష్మణ్ ఇన్? క్లారిటీ ఇచ్చిన బీసీసీఐ.

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చుట్టూ గత కొద్దిరోజులుగా నడుస్తున్న ఊహాగానాలకు ఎట్టకేలకు తెరపడింది. గంభీర్‌ను టెస్టు కోచ్ పదవి నుంచి తప్పిస్తున్నారని, ఆయన స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌ను నియమించబోతున్నారనే వార్తలపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధికారికంగా స్పందించింది. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పడంతో గంభీర్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

పుకార్లకు చెక్ పెట్టిన బీసీసీఐ


సౌతాఫ్రికాతో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ ఓడిపోవడంతో గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు మొదలయ్యాయి. ఇదే అదనుగా గంభీర్‌ను కేవలం పరిమిత ఓవర్ల క్రికెట్ (వన్డే, టీ20)కే పరిమితం చేసి, టెస్టులకు వీవీఎస్ లక్ష్మణ్‌ను కోచ్‌గా నియమించాలని బోర్డు భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా ఈ వార్తలను పూర్తిగా ఖండించారు. "మీడియాలో వస్తున్న వార్తలన్నీ కేవలం ఊహాగానాలే. లక్ష్మణ్‌ను సంప్రదించామన్న దాంట్లో వాస్తవం లేదు. గంభీర్ మూడు ఫార్మాట్లలో కోచ్‌గా కొనసాగుతారు" అని ఆయన స్పష్టం చేశారు.

లక్ష్మణ్ ఆసక్తి చూపలేదా?

నిజానికి బీసీసీఐలోని కొందరు అధికారులు లక్ష్మణ్‌తో అనధికారికంగా మాట్లాడారని సమాచారం. అయితే లక్ష్మణ్ ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ బాధ్యతలను నిర్వహించడానికే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. టీమిండియా కోచ్‌గా బాధ్యతలు చేపడితే నిరంతరం ప్రయాణాలు చేయాల్సి ఉంటుందని, అందుకే ఆయన ఈ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. దీంతో గంభీర్‌పై ఒత్తిడి ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి ఆయన పదవికి ఎలాంటి ఢోకా లేదని అర్థమవుతోంది.

గంభీర్ ముందున్న సవాళ్లు

బీసీసీఐ మద్దతు తెలిపినప్పటికీ, గంభీర్ భవిష్యత్తు రాబోయే సిరీస్‌లపైనే ఆధారపడి ఉంటుంది. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు గంభీర్ ఒప్పందం ఉన్నప్పటికీ, మధ్యలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ, డబ్ల్యూటీసీ ఫైనల్ వంటి కీలక టోర్నీల్లో భారత్ ప్రదర్శన కీలకం కానుంది. ఒకవేళ ఇక్కడ కూడా జట్టు విఫలమైతే, బోర్డు తన నిర్ణయాన్ని పునరాలోచించే అవకాశం ఉంది. ప్రస్తుతానికి అయితే గంభీర్ సేఫ్ జోన్ లోనే ఉన్నాడని చెప్పవచ్చు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com